వివేకానందనగర్‌లో కొండచిలువ కలకలం



వివేకానందనగర్‌లో పామును పట్టుకుంటున్న సంరక్షకుడు

అల్లాపూర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్ కాలనీలో గురువారం ఉదయం ఓ పాము కలకలం సృష్టించింది. కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు రోణంకి జగన్నాథం తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం శ్రీ వివేకానంద నగర్ కాలనీలోని రోడ్ నం.3లో ఓ కొండచిలువ కనిపించింది. దాన్ని చూసి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే పాములను సంరక్షించే బృందానికి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా.. ఒక వ్యక్తి వచ్చి దాని పట్టుకుని తీసుకెళ్లాడు.

ఇదిలా ఉండగా, వివేకానందనగర్ కాలనీని ఆనుకుని ఉన్న బ్యాంక్ కాలనీలోని ఖాళీ ప్రదేశం నుంచి ఈ పాము వచ్చి ఉంటుందని, అక్కడ మరిన్ని పాములు ఉండే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఏడుగురు ఎంపిక



కేపీహెచ్‌బీ నుంచి ఎంపికైన క్రీడా కారులు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు కేపీహెచ్‌బీ నుంచి ఏడుగురు బాల్ బ్యాడ్మింటన్ క్రీడా కారులు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనెల 17న ఏఎస్ రావునగర్‌లోని మారుతి బాల్‌బ్యాడ్మింటన్ గ్రౌండ్‌లో జరిగిన పోటీల్లో వీరు ఎంపికైనట్లు కేపీహెచ్‌బీ బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి మోర్ల రామకృష్ణ తెలిపారు. రమేష్, పెద్దిరెడ్డి, అశోక్‌గౌడ్, అనికేతన్ కుమార్, దినేష్ కుమార్, ప్రసన్న కుమార్, అనిల్ ఈనెల 23, 24 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లా గోలేటిలో అంతర్ జిల్లా సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ప్రాతినిధ్యం వహించనున్నారు. అక్కడ రాణించిన వారు సెప్టెంబర్ 24-28 మధ్య తెలంగాణ రాష్ట్రం తరపున చెన్నై దిండిగల్ పీఎస్ఎన్ కాలేజీలో జరిగే పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.

కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిని ఆశీర్వదిస్తున్న అర్చకులు

బాలానగర్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): బాలానగర్ వినాయకనగర్‌లో ఉన్న కాలభైరవ స్వామి ఆలయంలో స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి దంపతులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమావాస్య సందర్భంగా పూజలకు వచ్చిన ఆ దంపతులను ఆలయ అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

గీతానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ నియామకం



కమిటీ సభ్యులను సన్మానిస్తున్న కాలనీ వాసులు

బాలానగర్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): గీతానగర్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియన్ నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. బుధవారం స్థానికంగా ఉన్న శ్రీకృష్ణ టెంపుల్‌లో జరిగిన ఎన్నికల్లో కల్లూరి ఉపేందర్‌రెడ్డిని కాలనీ వాసులు అధ్యక్షుడిగా ఎన్ను కున్నారు. అనంతరం కాలనీ సభ్యులతో సమావేశమైన ఉపేందర్ రెడ్డిని నూతన కమిటీ సభ్యుల పేర్లను ప్రకటించారు. అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా జి.కాళిదాస్, కోశాధికారిగా కిషోర్ కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వై.ఆంజనేయరెడ్డి ఎంపికయ్యారు. వీరితో పాటుగా సలహాదారులుగా వై.శ్రీనివాస్‌రెడ్డి, జి. బాలరాజు, జి.రఘురామ్ రెడ్డి, పి.యాదిరెడ్డి, జాయింట్ సెక్రెటరీలుగా దేవరాజు, సత్యం, భరత్‌షిండే, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా గోపాల్‌రావు, సంతోష్, చల్ల శ్రీనివాస్, త్రికోటేశ్వర్‌రావు, ఐదుగురు ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎంపికయ్యారు. ఎంపికైన కమిటీ సభ్యులను కాలనీ వాసులు శాలువా, పూల మాలలతో సన్మానించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 37, వంకాయ 23, బెండకాయ 40, పచ్చి మిర్చి 40, బజ్జి మిర్చి 40, కాకరకాయ 23, బీరకాయ 38, క్యాబేజీ 13, బీన్స్ 65, క్యారెట్ 45, గోబి పువ్వు 20, దొండకాయ 23, చిక్కుడు కాయ 40, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 21, క్యాప్సికం 43, ఆలుగడ్డ 23, కీర 18, దోసకాయ 15, సొరకాయ 15, పొట్లకాయ 18, కంద 40, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, పండు మిర్చి 80, ఉసిరి 115, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

బంగారాన్ని మించిన 'ఇమిటేషన్'!

- ధర తక్కువ.. ఆకట్టుకొనే డిజైన్లు
- వన్ గ్రామ్, రోల్డ్ గోల్డ్ ఆభరణాలపై మగువల మక్కువ
- బంగారం ధర పెరగడం, దొంగల భయం లేకపోవడమే కారణం



అమ్మకానికి ఉంచిన రోల్డ్ గోల్డ్ గాజులు, గొలుసులు

బాలానగర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): బంగారం చూడటానికి తప్ప కొనే పరిస్థితి కనిపించడం లేదు. నాలుగేళ్లలో బంగారం ధరలు అక్షరాల రూ. లక్ష వైపు పరుగు తీస్తూ అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. పెరిగిన ధరల నేపథ్యంలో బంగారు నగలు కొనే స్థోమత లేక వాటి స్థానంలో తక్కువ ధరలో లభించే ఇమిటేషన్ (వన్ గ్రామ్, రోల్డ్ గోల్డ్) నగలు ధరించేందుకు మగువలు మక్కువ చూపుతున్నారు. దీంతో గతేడాది నుంచి రోల్డ్ గోల్డ్ నగల అమ్మకాలు బాగా పెరిగాయి. నగరంలో ఇమిటేషన్ నగల వ్యాపారం లక్షల్లో జరుగుతోంది.

ప్రదర్శనలు.. ప్రత్యేక ఆఫర్లు..

మహిళ అభీష్టాన్ని గుర్తించిన కొందరు వ్యాపారులు రోల్డ్ గోల్డ్ నగల ప్రదర్శనలను నగరంలోని ముఖ్య ప్రాంతాల్లో ఏర్పాటు చేసి, ప్రత్యేక ఆఫర్లపై వీటిని విక్రయిస్తున్నారు. అచ్చం బంగారాన్ని పోలి ఉండటమే కాకుండా అందమైన డిజైన్లలో లభిస్తుండటంతో వీటిని కొనేందుకు మగువలు ఎగబడుతున్నారు.



నగలను కొనుగోలు చేస్తున్న కాలేజీ అమ్మాయిలు

మహిళలతో పాటు మగవారికీ..

గాజులు, చెవి రింగులు, గొలుసులు, ముత్యాల హారాలు, చేతి ఉంగరాలు, చంద్రహారం, వడ్డాణాలతో పాటు మగవారికి, చిన్నారులకు కావాల్సిన అన్ని రకాల ఆభరణాలు వివిధ రకాల మోడళ్లలో మార్కెట్లో విక్రయిస్తున్నారు. దీంతో వేలు, లక్షలు ఖర్చు చేసి బంగారు ఆభరణాలు కొని ధరించి వాటిని దొంగలు పాల్జేయడం, లేదా వాటిని కాపాడుకొనేందుకు నానా అవస్థలు పడటం కంటే.. రోల్డ్ గోల్డ్ ఆభరణాలు ధరించడమే మేలని సామాన్యులతో పాటు ధనవంతులు భావిస్తున్నారు. ఈ విషయాన్ని పసిగట్టిన వ్యాపారులు ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేసి మరీ ఇమిటేషన్ ఆభరణాలను విక్రయిస్తున్నారు. కాగా, నగర శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన రోల్డ్ గోల్డ్ నగల ప్రదర్శనకు వచ్చిన మహిళలు 'ఆంధ్రజ్యోతి'తో తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర పెరిగిన తీరు ఇలా..

2025 జూలై	రూ.94,630 నుంచి రూ. 95000 వరకు
2024లో	రూ.68,070
2023లో	రూ.65,330
2022లో	రూ.52,670

ఆలోచించాలంటేనే భయంగా ఉంది..

బంగారం ధరలు అత్యధికంగా పెరగడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద సమస్యగా మారింది. ఇంతకు ముందు ఒక పెళ్లి చేయాలంటే పెట్టి పోతలు, బంగారు నగలవైపే ఆలోచన వెళ్లేది. కానీ ఇప్పుడు బంగారం గురించి ఆలోచించాలంటేనే భయంగా ఉంది.



వసంత శర్మ, డాన్స్ టీచర్

రూ. లక్ష పెడితే వడ్డాణం, అన్ని నగలూ వచ్చేవి



అమ్మమ్మ, తాతయ్య బంగారం కొనుక్కోండని డబ్బులు ఇచ్చేవారు. అప్పట్లో గ్రాము రూ.4 వేలు నుంచి రూ.6 వేలు ఉండేది. ఆ రోజుల్లో రూ. లక్ష పెడితే వడ్డాణంతో పాటు అన్ని నగలు వచ్చేవి. కానీ ఇప్పుడు 24 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ. లక్షకు చేరడంతో కొనాలన్న, ధరించాలన్న భయంగా ఉంది. . బంగారు నగలు ఎప్పుడు వేసుకున్న అవే ఉంటాయి. కానీ ఇప్పుడు లక్ష పెడితే వంద రకాల ఇమిటేషన్ నగలు వస్తున్నాయి. వాటిని ఎన్నిసార్లైనా వేసుకోవచ్చు. దొంగల భయం కూడా ఉండదు.

సుదసాని శిరీష, గృహిణి, కేపీహెచ్‌బీ కాలనీ

మంచి డిజైన్లలో లభిస్తున్నాయి



బంగారం ధరలు ఆకాశాన్నంటాయి. బంగారానికి ఉన్న విలువంతా రోల్డ్ గోల్డ్ లాగేసింది. ఎవరిని చూసినా ఇమిటేషన్ నగలనే ధరిస్తున్నారు. బంగారం ధరలు పెరిగిపోవడంతో కొనాలనే మహిళల ఆశ ఇప్పుడు తీరే పరిస్థితి లేదు. అందుకే బంగరు నగల మీద ఉన్న క్రేజ్‌ను చంపుకోలేక రోల్డ్ గోల్డ్ నగలు ధరించి ఆ కోరికను తీర్చుకుంటున్నారు.

పేరూరి ప్రియ, తులసీనగర్, కూకట్‌పల్లి

సాంబశివుడి ఆలయ ప్రహరీ పనులు ప్రారంభం



ప్రహరీ నిర్మాణం పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు

ఓల్డుబోయినపల్లి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎప్పటికప్పుడు నెరవేర్చుతానని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ డివిజన్ ప్రజలకు హామీ ఇచ్చారు. డివిజన్ పరిధి హస్మత్‌పేట ఛత్రిగడ్డలో సాంబశివుడి ఆలయానికి ప్రహరీతో సొంత నిధులతో నిర్మించి ఇస్తానని ఇచ్చిన హామీ మేరకు గురువారం ఆలయ ప్రహరీ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సాంబశివుడి ఆలయానికి తమ వంతు సహకారం అందజేయడం పూర్వజన్మసృకృతంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రెజంగయ్య, బుర్ర యాదగిరి, మట్టి శ్రీనివాస్, రాకేష్ మోహన్, కుల్దీప్‌సింగ్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దుర్గా భవానీ ఆలయంలో వార్షికోత్సవ పూజలు

ఓల్డుబోయిపల్లి దుర్గాభవాని ఆలయంలో ఆలయ 13వ వార్షికోత్సవ పూజలు గురువారం ఘనంగా జరిగాయి. పూజల్లో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకులను శాలువా పూలమాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

జేఎన్‌టీయూలో ఘనంగా 'తీజ్' ఉత్సవం

అతిథులుగా హాజరైన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్, ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్



వేడుకలో బంజారా నేతలు, జేఎన్‌టీయూ విద్యార్థులు, ఆచార్యులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): బంజారా విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలను జేఎన్టీయూలో ఘనంగా నిర్వహించారు. పండుగ చివరి రోజు గురువారం నిర్వహించిన 'తీజ్' నిమజ్జన కార్యక్రమానికి అతిథులుగా ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్, పద్మశ్రీ సోంలాల్ నాయక్ హాజరయ్యారు. అతిథులు మాట్లాడుతూ.. బంజారా జాతిలో తమ ఆడబిడ్డల మీద చూపించే గౌరవానికి తీజ్ ఉత్సవం ప్రతీక అని పేర్కొన్నారు. అలాగే సమాజంలో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు పరిడవిల్లాలని బంజారాలు కోరుకుంటారని చెప్పారు. వేడుకను తొమ్మిది రోజులు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ, పెళ్లికాని అమ్మాయిలు ఉపవాస దీక్షలను పాటిస్తారని వెల్లడించారు. దేశవ్యాప్తంగా నిర్వహించే ఈ ఉత్సవాలను జాతీయ పండుగగా కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జేఎన్టీయూ ఉన్నతాధికారులు విజయకుమార్ రెడ్డి, నరసింహారెడ్డి, బాలు నాయక్, రాంజీ, వసుమతి, నరసింహ, బలరాం నాయక్, రూప్‌సింగ్, ఎంటీ నాయక్, అరుణ కుమారి, సమ్మలాల్ తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాలలో కార్పొరేటర్ పర్యటన



సఫ్దర్‌నగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్

అల్లాపూర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని పలు కాలనీలలో కార్పొరేటర్ సబీహా బేగం గురువారం పర్యటించారు. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రభావితమైన సఫ్దర్ నగర్ ఏ బ్లాక్, రాజీవ్ గాంధీ నగర్ సి-బ్లాక్, నాలా పరివాహక ప్రాంతాలను ఆమె పరిశీలించారు. స్థానికుల ఫిర్యాదుల మేరకు సఫ్దర్ నగర్ ఏ బ్లాక్, రాజీవ్ గాంధీ నగర్ సి-బ్లాక్‌లలో నిలిచిన మురుగు నీటి తరలింపునకు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలకు కృషి చేయాలంటూ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హమీద్, రాంబాబు, మల్లేష్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి



మృతుడు ఉపేంద్రకోడా

బాలానగర్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): బతుకు తెరువు కోసం బీహార్ నుంచి నగరానికి వచ్చి బాలానగర్ పీఎస్ పరిధి రంగారెడ్డినగర్‌లో అద్దె గదిలో ఉంటున్న యువకుడు అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. బాలానగర్ సీఐ నర్సింహరాజు వివరాల ప్రకారం...నగరానికి వచ్చిన బీహార్ యువకుడు ఉపేంద్ర కోడా (30)రెండు రోజుల క్రితం స్థానికంగా ఒక కంపెనీలో పనికి కుదిరాడు. గురువారం కంపెనీ వద్ద వర్షపు నీరు పోవడానికి కాలువ తవ్వుతుండగా అకస్మాత్తుగా స్పృహకోల్పోయి కుప్ప కూలి పోయాడు. తోటి కార్మికులు అతడిని బాలానగర్ బీబీఆర్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు అప్పటికే అతడు చనిపోయినట్లు నిర్ధారించారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు. అయితే ఉపేంద్ర అనుమానస్పదంగా చనిపోవడంతో అతడి మృతికి కారణాలను రాబట్టేందుకు పోలీసులు అన్నికోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ..



మృతురాలు యాదమ్మ

చందానగర్, అగస్టు21 (ఆంధ్రజ్యోతి): అనుమానస్పదంగా ఓ మహిళ మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సుంకరి విజయ్ తెలిపిన వివరాల ప్రకారం.. తారానగర్‌కు చెందిన యాదమ్మ(48) జీహెచ్ఎంసీలో పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తుంది. ఇంట్లో కుటుంబ సభ్యులతో గొడవ పడి మనస్తాపానికి గురై బుధవారం రాత్రి తారానగర్ కూరగాయల మార్కెట్ వెనుకాల ఉన్న నాలాలో దూకింది. నాలాలో కొట్టుకురావడంతో గమనించిన స్థానికులు చందానగర్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే యాదమ్మ అత్మహత్య చేసుకుందా? లేక ఎవరైనా హత్యచేసి నాలాలో పడేశారా? అనే విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ అసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

దోభీఘాట్ పనులకు నిధులు మంజూరు చేయండి: కార్పొరేటర్



జడ్సీ అపూర్వచౌహాన్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ పరిధి శోభనా కాలనీ సమీపంలో ఉన్న రజకసంఘం వారి దోబీ ఘాట్ నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ పండాల సతీగౌడ్ గురువారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గతంలో స్లాబు నిర్మాణం పనులు పూర్తి చేసినా నిధులు లేక ఇంకా కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయని వినతిపత్రంలో జడ్సీకి వివరించారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

ఫతేనగర్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో పరిధిలోని బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికుల ఇబ్బందులు, వారి సలహాలు సూచనలు తెలుసుకునేందుకు శుక్రవారం 'డయల్ విత్ యువర్ ఆర్టీసీ డీఎం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో డీఎం హరి ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 3 నుంచి 4 గంటల వరకు 9959226151 ఫోన్ నంబర్‌లో అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు.



మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆహ్వానిస్తున్న మాజీ కార్పొరేటర్లు సాయిబాబా, రంగారావు

ఆత్మీయ సమావేశానికి హాజరుకండి

రాయదుర్గం, ఆగస్టు21 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ నరేన్‌గార్డెన్స్‌లో ఈనెల 24న శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నామని పార్టీ సీనియర్‌నాయకుడు, మాజీ కార్పొరేటర్ సాయిబాబా తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హాజరవుతారని తెలిపారు. ఈ మేరకు గురువారం ఖాజాగూడలో కార్యకర్తల ఆత్మీయ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24న జరిగే కార్యక్రమాన్ని విజయవంతానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని సూచించారు. నియోజకవర్గంలో పార్టీకి పూర్వవైభవం కోసం అందరు కలిసి పనిచేద్దామని పిలుపు నిచ్చారు. అనంతరం మాజీ కార్పొరేటర్ రంగారావుతో కలిసి ఆయన మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ సమావేశానికి హాజరు కావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు అంజమ్మ, నరేష్, సతీష్‌ముదిరాజ్, అశోక్‌యాదవ్, రమేష్ గౌడ్, పరమేష్, శ్రీనివాస్, సలీం, నవాజ్, ఖాదర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనాల పనులు షురూ..

- రూ.కోటి నిధులతో మూడు చెరువుల వద్ద సుందరీకరణ
- కూకట్‌పల్లిలో రెండు, మూసాపేట్‌లో ఒకచోట నిమజ్జనాలు



ఐడీఎల్ లేక్ బేబీ పాండ్‌ను శుభ్రం చేస్తున్న కార్మికులు



జడ్సీతో సమావేశమైన ఎమ్మెల్యే కృష్ణారావు (ఫైల్)

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి ఉత్సవాలకు జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్లలోని చెరువులు, బేబీ పాండ్స్, పరిసర ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నారు. హుస్సేన్ సాగర్ తర్వాత అత్యంత వైభవోపేతంగా నిమజ్జనాల ప్రక్రియ కూకట్‌పల్లి ఐడీఎల్ లేక్ (రంగధాముని చెరువు)పై ప్రత్యేక దృష్టిసారిస్తున్నారు. రూ.కోటి నిధులతో కూకట్‌పల్లి సర్కిల్‌లో హైదర్‌నగర్ డివిజన్ అంబీర్ చెరువు, ఓల్డ్‌బోయిన్‌పల్లి హస్మత్‌పేట్ లేక్, మూసాపేట్ సర్కిల్ బాలాజీనగర్ డివిజన్ ఐడీఎల్ లేక్‌లల్లో పనులు షురూ చేశారు. బేబీ పాండ్స్‌లో చెత్తాచెదారం తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

ఫోకస్ అంతా ఐడీఎల్ లేక్ పైనే..

భాగ్యనగరంలో నిమజ్జనాల ప్రక్రియ కూకట్‌పల్లి ఐడీఎల్ లేక్‌లో జరిగే దానికి ఓ ప్రత్యేకత ఉంది. హుస్సేన్ సాగర్ తర్వాత ఇక్కడ జరిగే నిమజ్జనాలు చూసేందుకు జనం పోటెత్తుతారు. గత ఏడాది ఇక్కడ 29వేల విగ్రహాలు నిమజ్జనం అయినట్లు చెప్పారు. ఈసారి అల్లాపూర్ సున్నం చెరువు సుందరీకరణ జరుగుతున్న నేపథ్యంలో అక్కడ నిమజ్జనాలు నిలిపి వేశారు. అక్కడి నుంచి 600-800 ఇక్కడకు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఇక గత ఏడాదితో పోలిస్తే ఈ సారి 31,000-33000 విగ్రహాలు నిమజ్జనానికి వస్తాయని అధికారులు అంచనా వేసుకొని ఆ దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతానికి బేబీ పాండ్స్ శుభ్రం చేయడం, ఆయా లేక్స్ ప్రాంతాల్లో రంగులు వేయడం, అన్నీ శాఖల అధికారుల కోసం టెంట్లు ఇతరత్రా ఏర్పాట్ల కోసం ఇప్పటికే అంచనాలు తయారు చేశారు. కూకట్‌పల్లి సర్కిల్‌లోని రెండు చెరువులకు కలిపి రూ.55 లక్షలుగా నిర్ణయించామని ఇంజనీరింగ్ ఈఈ గోవర్ధన్ గౌడ్ తెలిపారు. అంబీర్ చెరువు, హస్మత్‌పేట్ లేక్ వద్ద ఒక్కో క్రేన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇక మూసాపేట్ సర్కిల్ ఐడీఎల్ లేక్‌కు రూ.54.5 లక్షలు ఖర్చు చేయనున్నారు. ఇక ఇక్కడ ఏర్పాటు చేయనున్న ఏడు క్రేన్స్‌కు అదనంగా నిధులు కేటాయించనున్నారు. బేబీ పాండ్, కలర్స్‌ను ప్రారంభించామని ఇంజనీరింగ్ ఈఈ రమేష్ తెలిపారు. 24/7 కంట్రోల్ రూం ఏర్పాటు చేసి పండుగ ప్రారంభం నుంచి నిమజ్జనాలు పూర్తయ్యే వరకు పనిచేసేందుకు మూడు షిఫ్టులలో పనిచేసేలా కార్యచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు.

చవితి ఉత్సవాలపై జడ్సీతో ఎమ్మెల్యే

ఈనెల 27న ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాల గురించి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మూసాపేట్‌లోని జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జడ్సీ అపూర్వ చౌహాన్‌తో సమావేశం అయ్యారు. తర్వాత వచ్చే బతుకమ్మ, దసరా ఉత్సవాలను కూడా పరిగణలోకి తీసుకొని అన్నీ డివిజన్లలో మౌలిక సౌకర్యాలపై దృష్టిసారించాలన్నారు. గణనాథులు నిమజ్జనాలు జరిగే చెరువు, కుంటల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పండుగలను ఘనంగా నిర్వహించాలన్నారు. నిమజ్జనాల కోసం క్రేన్‌ల కొరత లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇక్కడి విగ్రహాలను దృష్టిలో పెట్టుకొని పెద్ద క్రేన్‌లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఎస్ఈ చిన్నారెడ్డి, జోనల్ డిప్యూటీ సిటీప్లానర్ గణపతి, మూసాపేట్ సర్కిల్ ఈఈ రమేష్ ఉన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

'కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలి'

జీడిమెట్ల,ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను ప్రభుత్వం రద్దు చేయాలని పీఆర్‌టీయూ కుత్బుల్లాపూర్ మండల శాఖ అధ్యక్షుడు ఎస్.సుభాష్ కోరారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న ఇందిరా పార్కువద్ద పీఆర్‌టీయూ చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. గురువారం జగద్గిరిగుట్ట, షాపూర్‌నగర్ జిల్లా పరిషత్ హైస్కూళ్లలో ధర్నా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి,త్రివేణి,శ్రీనివాస్‌రెడ్డి, జ్యోతి, జగదీష్‌కుమార్, రమేష్‌రెడ్డి, దస్తయ్య, వసంత, భాస్కర్, మురళి తదితరులు పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న ఎంఆర్‌ఎస్ రాజు, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు తదితరులు

'గో బ్యాక్ మార్వాడీ' అర్థం లేని నినాదం

● డాక్టర్ ఎంఆర్‌ఎస్ రాజు

నిజాంపేట, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి) : 'గో బ్యాక్ మార్వాడీ' అన్నది అర్థం లేని, విధ్వంసకర నినాదమని డాక్టర్ ఎంఆర్‌ఎస్ రాజు, రచ్చ చక్రధర్, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మీసుబ్బారావు, దాసి నాగరాజు అన్నారు. గురువారం ప్రగతినగర్‌లో స్థానిక మార్వాడీలతో కలిసి వారు విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధి పథంలో శరవేగంగా దూసుకుపోతున్న భారతదేశాన్ని చూసి తట్టుకోలేక విదేశీ దుష్టశక్తుల సహాయంతో దేశంలోని ద్రోహులు విభజన రాజకీయాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. గో బ్యాక్ మార్వాడీ అంటూ పసలేని నినాదాలతో కొందరు ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు యత్నిస్తున్నారని వారు మార్వాడీలతో కలిసి పేర్కొన్నారు. దేశంలో అందరికీ ఎక్కడైనా జీవించడంతో పాటు వ్యాపారం, ఉద్యోగం చేసుకునే హక్కు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 కల్పిస్తోందన్నారు. ఎవరో ఒకరిద్దరు చేసిన తప్పులకు ఒక సామాజిక వర్గాన్ని మొత్తాన్ని నిందించడం, బెదిరించడం తగదన్నారు. సమావేశంలో నాగరాజు, బాబూ చౌదరి, భర్లాలాల్, చెరవన్‌లాల్, మోహన్‌లాల్, నిర్మల్, సూరజ్ , బోలారామ్, ఆజారామ్, భరత్, సోలాలాల్ ఉన్నారు.

ఇలా అయితే.. నిఘా ఎలా ?

● చెట్టుకొమ్మల్లో చిక్కుకున్న సీసీ కెమెరా



సీసీ కెమెరా చుట్టూ అలుముకున్న చెట్టు కొమ్మలు

పేట్ బషీరాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): నిరంతర నిఘా కోసం ఏర్పాటు చేసిన కెమెరాలు కన్పించకుండా చెట్టు కొమ్మల్లో చిక్కుకున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరి హోమ్స్ కమాన్‌కు ఎదురుగా ఉన్న ఓ విద్యుత్ స్తంభానికి ఏర్పాటు చేసిన సీసీ కెమెరా చుట్టూ చెట్టు కొమ్మలు అలుముకున్నాయి. ఈ ప్రాంతంలో ఏదైనా నేరం లేదా.. అనుకోని ఘటన జరిగితే సీసీ కెమెరాలో ఎలా రికార్డు అవుతుందని, నేరం జరిగిన తీరు పోలీసులు ఎలా తెలుసుకోగలరని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇలా ఈ ప్రాంతంలో పని చేయని కెమెరాలు చాలా ఉన్నాయని స్థానికులు చెప్పారు. ఇప్పటికైనా పోలీసులు, అధికారులు త్వరలో వచ్చే పండుగలను దృష్టిలో పెట్టుకుని ఈ కెమెరాలను బాగు చేయించాలని పలువురు కోరుతున్నారు.



అనుమతి లేకుండా సీసీ రోడ్డును తవ్వుతున్న దృశ్యం

సీసీ రోడ్డు ధ్వంసం

కుత్బుల్లాపూర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ కాకతీయనగర్, మల్లికార్జుననగర్ ప్రధాన రహదారిలోని ఓ వ్యాపార సముదాయం ముందు లక్షలాది రూపాయల ప్రజాధనంతో వేసిన సీసీ రోడ్డును ధ్వంసం చేశారు. ఆరు నెలల క్రితం కాకతీయనగర్ కూరగాయల మార్కెట్ సమీపంలోని నాలా బ్రిడ్జిని నిర్మించడంతో పాటు చింతల్ వైపు వెళ్లేందుకు సుమారు రూ.25 లక్షలు వెచ్చించి సీసీ రోడ్డు వేయించారు. అయితే గురువారం ఉదయం తిరుమల మొబైల్ షాపు, హెచ్‌ఆర్ మొబైల్‌షాపుల ముందున్న సీసీ రోడ్డును ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇష్టానుసారంగా తవ్వేశారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనంతో నిర్మించిన సీసీ రోడ్డును ధ్వంసం చేసిన వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

గణేష్‌నగర్‌లో వృద్ధుడి అదృశ్యం



రాంభాయ్ పాటిల్

జీడిమెట్ల,ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వృద్ధుడు అదృశ్యమయ్యాడు. చింతల్ గణేష్‌నగర్‌కు చెందిన రాంభాయ్‌పాటిల్(83) గురువారం ఉదయం 6.30గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు అన్ని చోట్ల వెతికినా ఆచూకీ తెలియక పోవడంతో జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు .కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివేకానంద నగర్‌లో కొండచిలువ కలకలం



అల్లాపూర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్ కాలనీలో గురువారం ఉదయం ఓ పాము కలకలం సృష్టించింది. కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు రేణంకి జగన్నాథం తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం శ్రీ వివేకానంద నగర్ కాలనీలోని రోడ్ నం.3లో ఓ కొండచిలువ కనిపించింది. దాన్ని చూసి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే పాములను సంరక్షించే బృందానికి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా.. ఒక వ్యక్తి వచ్చి దాని పట్టుకుని తీసుకెళ్లాడు. ఇదిలా ఉండగా, వివేకానంద నగర్ కాలనీని ఆనుకుని ఉన్న బ్యాంక్ కాలనీలోని ఖాళీ ప్రదేశం నుంచి ఈ పాము వచ్చి ఉంటుందని, అక్కడ మరిన్ని పాములు ఉండే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధ్వానంగా బాచుపల్లి రహదారులు

ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్ర వాహనదారులు ● నిత్యం ట్రాఫిక్ జామ్‌లు

● రోడ్ల మరమ్మతుపై దృష్టి పెట్టని అధికారులు



బాచుపల్లి ఇందిరానగర్ వద్ద గుంతను తప్పిస్తున్న వాహనదారుడు

నిజాంపేట, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి. ప్రమాదకరంగా ఉన్న ఈ రహదారులపై ప్రయాణించేందుకు వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు గంతల్లో మొరం పోసి ఎప్పటికప్పుడు పూడ్చించాల్సి ఉన్నా.. అధికారులు ధ్వంసమైన రోడ్ల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా బాచుపల్లి రెడ్డి ల్యాబ్స్ నుంచి ఇందిరానగర్ బాచుపల్లి సిగ్నల్ వరకు దాదాపు కిలో మీటరు మేర అడుగుకో గుంత చొప్పున ఉన్నాయి. అధ్వానంగా ఉన్న ఈ రోడ్లపై వాహనదారులు.. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. రోడ్డు గుంతల వల్ల వాహనాలు నెమ్మదిగా వెళ్తుండటంతో నిత్యం ట్రాఫిక్ జామ్ అయి గంటల తరబడి వాహనాలు రోడ్డుపై నిలిచి పోతున్నాయి. కనీసం మున్సిపల్ అధికారులైనా ఈ రోడ్డుకు మరమ్మతుల చేయించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.



బాచుపల్లి సిగ్నల్ వద్ద ప్రమాదకరంగా మారిన గుంత



బాచుపల్లి మెయిన్‌రోడ్డులో ఏర్పడిన గొయ్యి



రెడ్డి ల్యాబ్స్ ప్రాంతంలో రోడ్డు దుస్థితి..

రోడ్డు ఇలా.. ప్రయాణమెలా?

● మహదేవపురం చౌరస్తాలో గుంతలపడ్డ రహదారి

● మరమ్మతులపై అధికారుల నిర్లక్ష్యం

గాజులరామారం, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి) : గాజులరామా రం డివిజన్‌లోని మహదేవపురం చౌరస్తాలో రోడ్డుపై గుంతలు ఏర్పడి రోజులు గడుస్తున్నా అధికారులు మరమ్మతులు చేయడం లేదు. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డును బాగు చేయకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొత్త రోడ్డు నిర్మాణం కోసమని కంక ర, డస్ట్ పోసి పనులు చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారని వారు మండిపడుతున్నారు. అధికారులు స్పందించి త్వరితగతిన రోడ్డును బాగు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.



రోడ్డుపై ఉన్న గుంతలోంచి నెమ్మదిగా వెళ్తున్న వాహనదారులు



పెద్ద పెద్ద గుంతలతో ప్రమాదకరంగా ఉన్న దూలపల్లి నుంచి జీడిమెట్ల పారిశ్రామికవాడ వెళ్లే రోడ్డు

అడుగుకో గుంత.. ప్రయాణమంటే చింత!

పేట్ బషీరాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి మున్సిపాలిటీలోని దూలపల్లి నుంచి జీడిమెట్ల పారిశ్రామికవాడకు వెళ్లే రహదారిలో అడుగుకో గుంత ఉంది. ఈ రోడ్డు దుస్థితిపై పత్రికల్లో వచ్చిన కథనాలకు అధికారులు స్పందించి మట్టి, కంకర పోసి చేతులు దులుపుకోవడమే తప్ప కొత్త రోడ్డు వేసేందుకు చర్యలు తీసుకోవడం లేదు. పారిశ్రామికవాడకు ముడి సరుకులు తెచ్చే భారీ వాహనాలతో 24 గంటలూ రద్దీగా ఉండే ఈ రహదారిలో మైసమ్మగూడ, మేడ్చల్, దూలపల్లి గ్రామం, వివిధ ప్రాంతాలకు వెళ్లే కార్మికులు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు గుంతల కారణంగా ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రోడ్డుపై గుంతలను పూడ్చడం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

పన్నుల వసూలు కాదు.. సీసీ రోడ్డు వేయాలి

దూలపల్లి మార్గంలో ఐదేళ్లుగా కళాశాలకు వెళ్తున్నాను. గుంతల్లో మట్టిపోసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు తప్ప.. సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదు. పన్నుల వసూళ్లకు పరిమితం కాకుండా భారీ వాహనాలు తిరిగే ఈ మార్గంలో సీసీ వేసి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరుతున్నా.

\- శ్రీనివాస్, బీటెక్ విద్యార్థి

ఘనంగా సీనియర్ సిటిజన్స్ దినోత్సవం

నిజాంపేట, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి) : ప్రగతి నగర్‌లో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం ప్రపంచ సీనియర్ సిటిజన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏడుగురు సభ్యులకు శాలువాలు కప్పి సత్కరించారు. సంఘం అధ్యక్షుడు చలమలశెట్టి కామయ్య మాట్లాడుతూ, సన్మానం పొందిన వారు సూ చించిన అంశాలను సభ్యులందరి సహకారంతో అమలు చేయడానికి తమవంతు కృషి చేస్తానన్నారు. తమను గుర్తించి సత్కరిం చి నందుకు అసోసియేషన్ సభ్యులను కామయ్య అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఐవీ మోహన్ రావు, కోశాధికారి ఎల్‌వీ రమణ మూర్తి. జాయింట్ సెక్రటరీ చారీ, అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు బొప్ప సీనియర్ సిటిజన్ శేషగిరిరావుతో సహా మిగిలిన వారంతా పాల్గొన్నారు.



సత్కారం పొందిన సీనియర్ సిటిజన్స్‌తో అసోసియేషన్ సభ్యులు



ఐలా చైర్మన్, కార్యదర్శులకు సత్కారం

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీ పారిశ్రామికవాడ ఐలా చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన స్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్‌లను స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు జల్దా లక్ష్మీనాథ్ కమిటీ సభ్యులు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో వారి సత్కరిచారు. కార్యక్రమంలో తిమ్మయ్య, నవీన్, శ్రీధర్, దత్తు, ప్రతాప్‌రెడ్డి, తదితరులున్నారు.

'టెక్ మహేంద్ర'లో 'సాంస్కృతిక చైతన్యం'

● నవంబర్‌లో శ్రీకారం



వివరాలు వెల్లడిస్తున్న వైస్ చాన్స్‌లర్ డాక్టర్ యాజులు వేమూరి

దుండిగల్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): బహదూర్‌పల్లిలోని టెక్ మహేంద్ర విశ్వవిద్యాల యంలో 'సాంస్కృతి చైత్యన్యం' పేరుతో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ యాజులు వేమూరి మాట్లాడుతూ, నవంబర్ ఈ గ్రాండ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంతో పాటు వారి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమానికి నాంది పలుకుతున్నామన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సాంస్కృతిక రంగంలో వివిధ బాధ్యతలు నిర్వహించేలా తయారు చేస్తుందన్నారు.

వీధి కుక్కల తరలింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కుత్బుల్లాపూర్, ఆగస్టు 21 (ఆంధ్ర జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. కొంతకాలంగా కొంపల్లి, బౌరంపేట, నిజాంపేట, కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో కుక్కలు పలువురు చిన్నారులపై దాడి చేసి గాయపర్చాయి. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఈనెల 21వ తేదీన ఆంధ్రజ్యోతి 'బాబోయ్ భౌభౌలు' అనే శీర్షికన కథనాన్ని ప్రచురించింది. దీనికి వెంటనే స్పందించిన వెటర్నరీ అధికారి డా.నాగార్జున తమ సిబ్బందితో కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని వివేకానందనగర్, అంబేడ్కర్‌నగర్‌ల్లో తిరుగుతున్న వీధి కుక్కలను పట్టుకొని సంరక్షణ కేంద్రానికి తరలించారు. కుక్కల బెడద నుంచి తమను రక్షించేందుకు సహకరించిన ఆంధ్రజ్యోతికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



అంబేడ్కర్‌నగర్‌లో కుక్కలను పట్టుకుంటున్న సిబ్బంది



పైప్‌లైన్ రోడ్డులో పేరుకుపోయిన చెత్త

'రాంకీ' కార్మికుల సమ్మెతో పేరుకుపోయిన చెత్త

● దుర్వాసనతో ప్రయాణికుల ఇబ్బంది

జీడిమెట్ల, ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో రాంకీ సంస్థలో పనిచేస్తున్న కార్మికులు రెండు రోజులుగా సమ్మెకు దిగడంతో జగద్గిరిగుట్ట పైప్‌లైన్‌రోడ్డులో భారీ ఎత్తున చెత్త పేరుకుపోయింది. వేస్ట్‌మేనేజ్‌మెంట్‌కు తరలించిన ఈచెత్తను శుద్ధి చేసిన తర్వాత జవహర్‌నగర్ డంపింగ్‌యార్డుకు తరలించాల్సి ఉంటుంది. వాహనాల డ్రైవర్లు లేకపోవడతో చెత్త సేకరించిన చిన్న వాహనదారులు చెత్తను రోడ్డు పక్కన పోసేశారు. దీంతో కుప్పలుగా పేరుకుపోయిన చెత్త వల్ల దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఈ రోడ్డుపై ప్రయాణించే వారు ముక్కు మూసుకుని వెళ్లాల్సి వస్తోంది. అధికారులు వెంటనే చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

ఎస్‌ఎఫ్‌సీ భూముల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

గాజులరామారం, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్(ఏపీఎస్ఎఫ్‌సీ) భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపారు. గాజులరామారం గ్రామంలోని ప్రభుత్వ సర్వే నెంబర్ 307లో గల ఎస్ఎఫ్‌సీ స్థలంలో 60 నుంచి 80 గజాల స్థలాన్ని ప్లాట్లుగా చేసి 15 గదులను నిర్మించారు. కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ సుజాత ఆదేశాల మేరకు ఆర్ఐ ఖలీమ్ , రెవెన్యూ సిబ్బంది జగద్గిరిగుట్ట పోలీసుల సహకారంతో గురువారం ఉదయం కబ్జాలు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి ఎక్స్‌కవేటర్ సహాయంతో కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా కూల్చివేతలు చేస్తున్న సమయంలో కబ్జాదారుల నుంచి ప్లాట్లను కొన్నవారు తమ ఇళ్లను కూల్చొద్దంటూ అడ్డుతగిలారు. పోలీసులు వారిని పక్కకు తప్పించి 15 గదులను నేలమట్టం చేశారు. అనంతరం ఆర్ఐ ఖలీమ్ మాట్లాడుతూ, ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ఎంతటి వారైనా సహించేదిలేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఎక్స్‌కవేటర్‌తో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న దృశ్యం



మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆహ్వానిస్తున్న మాజీ కార్పొరేటర్లు సాయిబాబా, రంగారావు

ఆత్మీయ సమావేశంకు హాజరుకండి

రాయదుర్గం, ఆగస్టు21 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ నరేన్‌గార్డెన్స్‌లో ఈనెల 24న శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నామని పార్టీ సీనియర్‌నాయకుడు, మాజీ కార్పొరేటర్ సాయిబాబా తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హాజరవుతారని తెలిపారు. ఈ మేరకు గురువారం ఖాజాగూడలో కార్యకర్తల ఆత్మీయ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24న జరిగే కార్యక్రమాన్ని విజయవంతానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని సూచించారు. నియోజకవర్గంలో పార్టీకి పూర్వవైభవం కోసం అందరు కలిసి పనిచేద్దామని పిలుపు నిచ్చారు. అనంతరం మాజీ కార్పొరేటర్ రంగారావుతో కలిసి ఆయన మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ సమావేశానికి హాజరు కావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు అంజమ్మ, నరేష్, సతీష్‌ముదిరాజ్, అశోక్‌యాదవ్, రమేష్ గౌడ్, పరమేష్, శ్రీనివాస్, సలీం, నవాజ్, ఖాదర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి



మృతురాలు యాదమ్మ

చందానగర్, అగస్టు21 (ఆంధ్రజ్యోతి): అనుమానస్పదంగా ఓ మహిళ మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సుంకరి విజయ్ తెలిపిన వివరాల ప్రకారం.. తారానగర్‌కు చెందిన యాదమ్మ(48) జీహెచ్ఎంసీలో పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తుంది. ఇంట్లో కుటుంబ సభ్యులతో గొడవ పడి మనస్తాపానికి గురై బుధవారం రాత్రి తారానగర్ కూరగాయల మార్కెట్ వెనుకాల ఉన్న నాలాలో దూకింది. నాలాలో కొట్టుకురావడంతో గమనించిన స్థానికులు చందానగర్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే యాదమ్మ ఆత్మహత్య చేసుకుందా? లేక ఎవరైనా హత్యచేసి నాలాలో పడేశారా? అనే విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహన్ని గాంధీ ఆసుపత్రికి తరలించిన్నట్లు పోలీసులు తెలిపారు.

అనుమానాస్పదస్థితిలో యువకుడు



మృతుడు ఉపేంద్ర కోడా

బాలానగర్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): బతుకు తెరువు కోసం బీహార్ నుంచి నగరానికి వచ్చి బాలానగర్ పీఎస్ పరిధి రంగారెడ్డినగర్‌లో అద్దె గదిలో ఉంటున్న యువకుడు అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. బాలానగర్ సీఐ నర్సింహరాజు వివరాల ప్రకారం...నగరానికి వచ్చిన బీహార్ యువకుడు ఉపేంద్ర కోడా (30)రెండు రోజుల క్రితం స్థానికంగా ఒక కంపెనీలో పనికి కుదిరాడు. గురువారం కంపెనీ వద్ద వర్షపు నీరు పోవడానికి కాలువ తవ్వుతుండగా అకస్మాత్తుగా స్పృహకోల్పోయి కుప్ప కూలి పోయాడు. తోటి కార్మికులు అతడిని బాలానగర్ బీబీఆర్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు అప్పటికే అతడు చనిపోయినట్లు నిర్ధారించారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు మృతదేహన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు. అయితే ఉపేంద్ర అనుమానస్పదంగా చనిపోవడంతో అతడి మృతికి కారణాలను రాబట్టేందుకు పోలీసులు అన్నికోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు.



స్టార్ హాస్పిటల్‌లో కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రమేష్ గూడపాటి

సీనియర్ సిటిజన్స్ కోసం 'స్టార్ సమ్మాన్'

గచ్చిబౌలి, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): స్టార్ హాస్పిటల్‌లో 'ప్రపంచ సీనియర్ సిటిజన్స్‌డే' సందర్భంగా గురువారం వారికోసం 'స్టార్ సమ్మాన్' ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా వృద్ధులకు గౌరవప్రదమైన అప్యాయమైన, తక్కువ ఖర్చుతో కూడిన వైద్యసేవలు అందించనున్నట్లు స్టార్ హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ గూడపాటి తెలిపారు. తాము ఈరోజు ఈ స్థాయికి రావడానికి పెద్దలే కారణమని, వారిని గౌరవించుకోవడం తమ బాధ్యత అని, అందులో భాగంగానే ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఆస్పత్రిలో అత్యాధునిక వైద్యం అందిస్తున్నామని ఈ అవకాశాన్ని సీనియర్ సిటిజన్స్ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఆస్పత్రి సీఈఓ రాహుల్ మెడక్కర్‌తో పాటు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.


వివేకానంద నగర్‌లో కొండచిలువ కలకలం



శ్రీ వివేకానంద నగర్‌లో పామును పట్టుకుంటున్న సంరక్షకుడు

అల్లాపూర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్ కాలనీలో గురువారం ఉదయం ఓ పాము కలకలం సృష్టించింది. కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు రేణుకి జగన్నాథం తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం శ్రీ వివేకానంద నగర్ కాలనీలోని రోడ్ నం.3లో ఓ కొండచిలువ కనిపించింది. దాన్ని చూసి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే పాములను సంరక్షించే బృందానికి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా.. ఒక వ్యక్తి వచ్చి దాని పట్టుకుని తీసుకెళ్లాడు. ఇదిలా ఉండగా, వివేకానంద నగర్ కాలనీని అనుకుని ఉన్న బ్యాంక్ కాలనీలోని ఖాళీ ప్రదేశం నుంచి ఈ పాము వచ్చి ఉంటుందని, అక్కడ మరిన్ని పాములు ఉండే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఏడుగురు ఎంపిక



కేపీహెచ్‌బీ నుంచి ఎంపికైన క్రీడా కారులు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు కేపీహెచ్‌బీ నుంచి ఏడుగురు బాల్ బ్యాడ్మింటన్ క్రీడా కారులు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనెల 17న ఏఎస్ రావునగర్‌లోని మారుతి బాల్‌బ్యాడ్మింటన్ గ్రౌండ్‌లో జరిగిన పోటీల్లో వీరు ఎంపికైనట్లు కేపీహెచ్‌బీ బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి మోర్ల రామకృష్ణ తెలిపారు. రమేష్, పెద్దిరెడ్డి, అశోక్‌గౌడ్, అనికేతన్ కుమార్, దినేష్ కుమార్, ప్రసన్న కుమార్, అనిల్ ఈనెల 23, 24 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లా గోలేటిలో అంతర్ జిల్లా సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ప్రాతినిధ్యం వహించనున్నారు. అక్కడ రాణించిన వారు సెప్టెంబర్ 24-28 మధ్య తెలంగాణ రాష్ట్రం తరఫున చెన్నై దిండిగల్ పీఎస్ఎన్ కాలేజీలో జరిగే పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.

బంగారాన్ని మించిన 'ఇమిటేషన్'!

- ధర తక్కువ.. ఆకట్టుకొనే డిజైన్లు
- వన్ గ్రామ్, రోల్డ్ గోల్డ్ ఆభరణాలపై మగువల మక్కువ
- బంగారం ధర పెరగడం, దొంగల భయం లేకపోవడమే కారణం



అమ్మకానికి ఉంచిన రోల్డ్ గోల్డ్ గాజులు, గొలుసులు

బాలానగర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): బంగారం చూడటానికి తప్ప కొనే పరిస్థితి కనిపించడం లేదు. నాలుగేళ్లలో బంగారం ధరలు అక్షరాల రూ. లక్ష వైపు పరుగు తీస్తూ అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. పెరిగిన ధరల నేపథ్యంలో బంగారు నగలు కొనే స్థోమత లేక వాటి స్థానంలో తక్కువ ధరలో లభించే ఇమిటేషన్ (వన్ గ్రామ్, రోల్డ్ గోల్డ్) నగలు ధరించేందుకు మగువలు మక్కువ చూపుతున్నారు. దీంతో గతేడాది నుంచి రోల్డ్ గోల్డ్ నగల అమ్మకాలు బాగా పెరిగాయి. నగరంలో ఇమిటేషన్ నగల వ్యాపారం లక్షల్లో జరుగుతోంది.

ప్రదర్శనలు.. ప్రత్యేక ఆఫర్లు..

మహిళ అభీష్టాన్ని గుర్తించిన కొందరు వ్యాపారులు రోల్డ్ గోల్డ్ నగల ప్రదర్శనలను నగరంలోని ముఖ్య ప్రాంతాల్లో ఏర్పాటు చేసి, ప్రత్యేక ఆఫర్లపై వీటిని విక్రయిస్తున్నారు. అచ్చం బంగారాన్ని పోలి ఉండటమే కాకుండా అందమైన డిజైన్లలో లభిస్తుండటంతో వీటిని కొనేందుకు మగువలు ఎగబడుతున్నారు.



నగలను కొనుగోలు చేస్తున్న కాలేజీ అమ్మాయిలు

మహిళలతో పాటు మగవారికీ..

గాజులు, చెవి రింగులు, గొలుసులు, ముత్యాల హారాలు, చేతి ఉంగరాలు, చంద్రహారం, వడ్డాణాలతో పాటు మగవారికి, చిన్నారులకు కావాల్సిన అన్ని రకాల ఆభరణాలు వివిధ రకాల మోడళ్లలో మార్కెట్లో విక్రయిస్తున్నారు. దీంతో వేలు, లక్షలు ఖర్చు చేసి బంగారు ఆభరణాలు కొని ధరించి వాటిని దొంగలు పాల్జేయడం, లేదా వాటిని కాపాడుకొనేందుకు నానా అవస్థలు పడటం కంటే.. రోల్డ్ గోల్డ్ ఆభరణాలు ధరించడమే మేలని సామాన్యులతో పాటు ధనవంతులు భావిస్తున్నారు. ఈ విషయాన్ని పసిగట్టిన వ్యాపారులు ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేసి మరీ ఇమిటేషన్ ఆభరణాలను విక్రయిస్తున్నారు. కాగా, నగర శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన రోల్డ్ గోల్డ్ నగల ప్రదర్శనకు వచ్చిన మహిళలు 'ఆంధ్రజ్యోతి'తో తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర పెరిగిన తీరు ఇలా..

2025 జూలై	రూ.94,630 నుంచి రూ. 95000 వరకు
2024లో	రూ.68,070
2023లో	రూ.65,330
2022లో	రూ.52,670

ఆలోచించాలంటేనే భయంగా ఉంది..

బంగారం ధరలు అత్యధికంగా పెరగడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద సమస్యగా మారింది. ఇంతకు ముందు ఒక పెళ్లి చేయాలంటే పెట్టి పోతలు, బంగారు నగలవైపే ఆలోచన వెళ్లేది. కానీ ఇప్పుడు బంగారం గురించి ఆలోచించాలంటేనే భయంగా ఉంది.



వసంత శర్మ, డాన్స్ టీచర్

రూ. లక్ష పెడితే వడ్డాణం, అన్ని నగలూ వచ్చేది



అమ్మమ్మ, తాతయ్య బంగారం కొనుక్కోండని డబ్బులు ఇచ్చేవారు. అప్పట్లో గ్రాము రూ.4 వేలు నుంచి రూ.6 వేలు ఉండేది. ఆ రోజుల్లో రూ. లక్ష పెడితే వడ్డాణంతో పాటు అన్ని నగలు వచ్చేవి. కానీ ఇప్పుడు 24 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ. లక్షకు చేరడంతో కొనాలన్న, ధరించాలన్న భయంగా ఉంది. . బంగారు నగలు ఎప్పుడు వేసుకున్న అవే ఉంటాయి. కానీ ఇప్పుడు లక్ష పెడితే వంద రకాల ఇమిటేషన్ నగలు వస్తున్నాయి. వాటిని ఎన్నిసార్లైనా వేసుకోవచ్చు. దొంగల భయం కూడా ఉండదు.

సుదసాని శిరీష, గృహిణి, కేపీహెచ్‌బీ కాలనీ

మంచి డిజైన్లలో లభిస్తున్నాయి



బంగారం ధరలు ఆకాశాన్నంటాయి. బంగారానికి ఉన్న విలువంతా రోల్డ్ గోల్డ్ లాగేసింది. ఎవరిని చూసినా ఇమిటేషన్ నగలనే ధరిస్తున్నారు. బంగారం ధరలు పెరిగిపోవడంతో కొనాలనే మహిళల ఆశ ఇప్పుడు తీరే పరిస్థితి లేదు. అందుకే బంగరు నగల మీద ఉన్న క్రేజ్‌ను చంపుకోలేక రోల్డ్ గోల్డ్ నగలు ధరించి ఆ కోరికను తీర్చుకుంటున్నారు.

పేరూరి ప్రియ, తులసీనగర్, కూకట్‌పల్లి

గణేష్ ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



గణేష్ ఉత్సవ కమిటీలు, జోనల్ అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే

- జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే

గచ్చిబౌలి, ఆగస్టు21 (ఆంధ్రజ్యోతి): గణేష్ ఉత్సవాలకు అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే అన్నారు. దీనికి సంబంధించి ముందస్తు ప్రణాళికలతో ముందుకు సాగాలని ఎటువంటి పొరపాట్లు అసౌకర్యాలకు తావులేకుండా చూడాలని ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీలు, జోనల్ అధికారులతో కలిసి ఆయన గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌సీ మాట్లాడుతూ మల్కంచెరువు, గోపీచెరువు, నల్లగండ్ల చెరువు, రామసముద్రం, సాకిచెరువు, గంగారం చెరువు, గౌతమ్‌బేబీ పాండ్, కడికుంట, దుర్గం చెరువుతో పాటు ప్రధాన అంతర్గత రహదారులను శుభ్రపరిచాలని ఆయా విభాగాలు కలిసి ఎటువంటి సమన్వయం లోపం లేకుండా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రధానంగా పారిశుధ్యం నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలన్నారు. వినాయక ప్రతిమల నిమజ్జనానికి బేబీ పాండ్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. శోభాయాత్రలు జరిగే ప్రాంతాల్లో రహదారులను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని, పాండ్ల వద్ద విద్యుత్ దీపాలు, శానిటేషన్ సహా అనుబంధ అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. చెరువుల పరిరక్షణకు సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయాలని, డెంగీ కేసులు గుర్తించబడిన ప్రాంతాలలో నివారణ చర్యలు చేపట్టాలని ఎంటమాలజీ విభాగాన్ని ఆదేశించారు. సీఎస్ఆర్ కింద పచ్చదనం, పార్కుల నిర్వహణకు చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డీసీలు, ఇంజనీరింగ్, పారిశుధ్యం, పట్టణ ప్రణాళిక, ఎంటమాలజీ విభాగాలతో పాటు ఆయా విభాగాల అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్, మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషి : కార్పొరేటర్ శ్రీకాంత్



సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను గురువారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, స్థానిక నాయకులు, కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. మియాపూర్ డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీరోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలన్నారు, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు తెలిపారు, మెరుగైన రవాణా సౌకర్యం కోసం శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు స్వచ్ఛమైన చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మియాపూర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేశ్తానని, డివిజన్ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రతాప్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, శరత్ రెడ్డి, సాయి నగర్ కాలని వాసులు, దామోదర్ రెడ్డి, కరిముల్లా, శ్రీకాంత్ చౌదరి, లక్ష్మీ నారాయణ, ప్రకాష్ రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ నవీన్, పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో ఘనంగా 'తీజ్' ఉత్సవం

అతిథులుగా హాజరైన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్, ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్



వేడుకలో బంజారా నేతలు, జేఎన్‌టీయూ విద్యార్థులు, ఆచార్యులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): బంజారా విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలను జేఎన్టీయూలో ఘనంగా నిర్వహించారు. పండుగ చివరి రోజు గురువారం నిర్వహించిన 'తీజ్' నిమజ్జన కార్యక్రమానికి అతిథులుగా ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్, పద్మశ్రీ సోంలాల్ నాయక్ హాజరయ్యారు. అతిథులు మాట్లాడుతూ.. బంజారా జాతిలో తమ ఆడ బిడ్డల మీద చూపించే గౌరవానికి తీజ్ ఉత్సవం ప్రతీక అని పేర్కొన్నారు. అలాగే సమాజంలో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు పరిడవిల్లాలని బంజారాలు కోరుకుంటారని చెప్పారు. వేడుకను తొమ్మిది రోజులు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ, పెళ్లికాని అమ్మాయిలు ఉపవాస దీక్షలను పాటిస్తారని వెల్లడించారు. దేశవ్యాప్తంగా నిర్వహించే ఈ ఉత్సవాలను జాతీయ పండుగగా కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జేఎన్టీయూ ఉన్నతాధికారులు విజయకుమార్ రెడ్డి, నరసింహారెడ్డి, బాలు నాయక్, రాంజీ, వసుమతి, నరసింహ, బలరాం నాయక్, రూప్‌సింగ్, ఎంటీ నాయక్, అరుణ కుమారి, సమ్మలాల్ తదితరులు పాల్గొన్నారు.

సాంబశివుడి ఆలయ ప్రహరీ పనులు ప్రారంభం



ప్రహరీ నిర్మాణం పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు

ఓల్డుబోయినపల్లి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎప్పటికప్పుడు నెరవేర్చుతానని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ డివిజన్ ప్రజలకు హామీ ఇచ్చారు. డివిజన్ పరిధి హస్మత్‌పేట చత్రిగడ్డలో సాంబశివుడి ఆలయానికి ప్రహరీతో సొంత నిధులతో నిర్మించి ఇస్తానని ఇచ్చిన హామీ మేరకు గురువారం ఆలయ ప్రహరీ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సాంబశివుడి ఆలయానికి తమ వంతు సహకారం అందజేయడం పూర్వజన్మసృకృతంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రెజంగయ్య, బుర్ర యాదగిరి, మట్టి శ్రీనివాస్, రాకేష్ మోహన్, కుల్దీప్‌సింగ్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దుర్గా భవానీ ఆలయంలో వార్షికోత్సవ పూజలు

ఓల్డుబోయిపల్లి దుర్గాభవాని ఆలయంలో ఆలయ 13వ వార్షికోత్సవ పూజలు గురువారం ఘనంగా జరిగాయి. పూజల్లో కార్పొరేటర్ ముద్దం నర్సిహయాదవ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకులను శాలువా పూలమాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నేడు లక్ష్మీగణపతి ఆలయంలో పూజలు

చందానగర్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ పరిధి శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో శ్రావణమాస శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విశేష పూజలు జరుగుతాయని ఆలయ ఫౌండర్ చైర్మన్ యు.వి.రమణమూర్తి తెలిపారు. పంచామృతాభిషేకాలు, అర్చనలు సిద్ధి, బుద్ధి సమేత లక్ష్మీగణపతిస్వామికి కల్యాణ మహోత్సవం, అన్నప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు జరుగనున్నాయని చైర్మన్ తెలిపారు.



ఆర్.కృష్ణయ్యను కలిసిన బీసీ సంక్షేమసంఘం నాయకులు

బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు భేరి రామచందర్‌యాదవ్

గచ్చిబౌలి, ఆగస్టు21 (ఆంధ్రజ్యోతి): బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈనెల 25న జరిగే బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతంచేయాలని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు భేరి రామచందర్‌యాదవ్ పిలునిచ్చారు. గురువారం ఆయన ఆర్.కృష్ణయ్యను కలిసి దీక్ష కార్యక్రమంపై చర్చించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తే స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. బీసీలంతా ఐక్యంగా హక్కుల సాధనం కోసం పోరాడదామన్నారు. సత్యాగ్రహ దీక్షలో బీసీలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జాతీయ బీసీ సంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌యాదవ్, కార్యదర్శి సర్వేష్‌యాదవ్, కృష్ణగౌడ్, రాజు ముదిరాజ్, నాయిబ్రహ్మణ సంఘం రాజేష్, రజక సంఘం కిషోర్, ముదిరాజ్ సంఘం రాజు, బీసీ నాయకులు పాల్గొన్నారు.



మహంకాళినగర్‌లో స్థానికులతో కలిసి సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

వరదనీటిని వెంటనే క్లియర్ చేయండి: కార్పొరేటర్

హైదర్‌నగర్, ఆగస్టు21 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన వర్షాలకు ఆల్విన్‌కాలనీ శంషిగూడ, మహంకాళినగర్‌లో వరదనీటితో కలిసి డ్రైనేజీ రోడ్లపై ప్రవహించడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ గురువారం కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించారు. కాలనీలో రోడ్డుపై ప్రవహిస్తున్న వరదనీటిని వెంటనే క్లియర్ చేయాలని జలమండలి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రగతినగర్ నుంచి వస్తున్న డ్రైనేజీ నీరు ఎల్లమ్మచెరువులో కలవకుండా దారి మళ్లించే విధంగా జరుగుతున్న పైపులైను పనులు పూర్తయితే సమస్య శాశ్వత పరిష్కారం అవుతుందన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఏ సమస్యఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు.

అద్దె పేరుతో బ్యాంక్ వివరాలు అడిగి మోసం

యూసుఫ్‌గూడ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో అద్దెకు ఉంటానని చెప్పి బ్యాంక్ ఖాతా వివరాలు అడిగి నగదు డ్రా చేసిన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధురానగర్, ఇంజనీర్స్ కాలనీ, చైతన్య సాయి రెసిడెన్షియల్‌కి చెందిన కళ్యాణ చక్రవర్తికి వైజాగ్‌లో ఇల్లు, ఖాళీ స్థలం ఉంది. కిరాయికి ఇవ్వడానికి 4న తేదీన ఆన్‌లైన్‌లో పోస్ట్ చేశాడు. 7న తేదీన అద్దెకు తీసుకుంటానని, అడ్వాన్స్ ఇస్తానని దీపక్ అనే వ్యక్తి కళ్యాణ్ చక్రవర్తి బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకున్నాడు. కొద్ది సేపటి తర్వాత గుర్తు తెలియని మరో వ్యక్తి ఫోన్ చేసి యూపీఐ వివరాలు తెలుసుకొని విడతల వారీగా 99,999 నగదును డ్రా చేశాడు. సెల్‌ఫోన్‌కు మెసేజ్ రావడంతో మోసపోయానని తెలుసుకున్న కళ్యాణ్ చక్రవర్తి మధురానగర్ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశాడు.